**తపస్య సంవత్సరము** **01.03.2015**

## సంపూర్ణ పవిత్రత - 1

**1. స్వమానము –** నేను శుభ సంకల్పధారి పవిత్ర ఆత్మను.

– పవిత్రత బ్రాహ్మణ జీవితానికి వరదానము. పవిత్రత విశేషమైన బ్రాహ్మణ జీవిత జన్మకు ప్రత్యేకము. పవిత్ర సంకల్పాలు బ్రాహ్మణుల బుద్ధికి భోజనము. పవిత్ర దృష్టి బ్రాహ్మణుల నేత్రాలకు ప్రకాశము. పవిత్ర కర్మలు బ్రాహ్మణ జీవితానికి విశేషమైన వ్యాపారము. పవిత్ర సంబంధ సంపర్కాలు బ్రాహ్మణ జీవితానికి మర్యాద. పవిత్రత ఆధారంతోటే బ్రహ్మాబాబా 'ఆది దేవ్' లేక 'మొదటి రాకుమారుడు' అయ్యారు. కావున ఫాలో ఫాదర్.

**2. యోగాభ్యాసం –**

**శివ భగవానువాచ**

1. నేను శుభ సంకల్పధారీ పవిత్ర ఆత్మను – సదా ఈ స్వమానంలో స్థితి అయినట్లయితే పవిత్రతా పర్సనాలిటీ మరియు అథారిటీ యొక్క అనుభవం జరుగుతుంది.
2. మీరు చేసిన మొట్టమొదటి ప్రతిజ్ఞ – 'ఇతర సాంగత్యాలన్నీ విడిచి ఒక్క మీ సాంగత్యంలోనే ఉంటాము, మీతోటే తింటాము, మీతోటే కూర్చుంటాము...' మరి ఈ ప్రతిజ్ఞపై పూర్తి అటెన్షన్‌ను పెట్టడము అంటే పవిత్రతా పర్సనాలిటీని ధారణ చెయ్యడము అని అర్థం.
3. వరదాత అయిన బాబాను కంబైన్డు రూపంలో అనుభవం చేసుకుంటే అపవిత్ర స్వప్నాలు కూడా రావు.
4. మీ స్వ స్వరూపము పవిత్రత, స్వ ధర్మము పవిత్రత, స్వ దేశము పవిత్ర దేశము, స్వ రాజ్యము పవిత్ర రాజ్యము.

**3. ధారణ - సంపూర్ణ పవిత్రత**

- పవిత్రత బ్రాహ్మణ జీవితానికి మహనీయమైనది
- పవిత్రత బ్రాహ్మణ జీవితానికి శ్రేష్ఠమైన అలంకారము.
- 21 జన్మల ప్రాలబ్ధానికి ఆధారము పవిత్రత.
- ఆత్మ మరియు పరమాత్మల మిలనానికి ఆధారము పవిత్రత.
- సంగమయుగ సర్వ ప్రాప్తులకు ఆధారము పవిత్రత.

**4. చింతన -**

- సంపూర్ణ పవిత్రత గురించి బాబాకున్న అభిప్రాయం ఏమిటి?
- సంపూర్ణ పవిత్రత మార్గంలో వచ్చే ఆటంకాలు ఏమిటి?
- సంపూర్ణ పవిత్రత కోసం చేయవలసిన పురుషార్థం ఏమిటి?
- సంపూర్ణ పవిత్రత గురించి బాబా చెప్పిన మహావాక్యాలు ఏమిటి?

**5. తపస్వీల కొరకు –** ప్రియమైన తపస్వీకుల్లారా! బ్రహ్మాకుమార్, కుమారీ అంటేనే సదా పవిత్రతా పర్సనాలిటీ మరియు రాయల్టీ కలిగినవారు అని అర్థం. ఈ పర్సనాలిటీయే విశ్వాన్ని తన వైపుకు ఆకర్షిస్తుంది. ఈ పవిత్రతా రాయల్టీయే ధర్మరాజపురిలో రాయల్టీ లేకుండా విడిపిస్తుంది. ఈ రాయల్టీతోటే భవిష్య రాయల్ కుటుంబంలోకి వస్తారు. కావున పవిత్రతా ధారణలో స్వయమే స్వయంపై గట్టి పరిశీలనను ఉంచి, స్వయాన్ని నడిపించడం కాకుండా, సోమరిగా అవ్వకుండా ఉండాలి ఎందుకంటే ధర్మరాజు ఈ విషయంలో ఎవ్వరినీ విడిచిపెట్టడు, పూర్తి లెక్క తీసుకుంటాడు.